


www.manavaarthamirror.com

# మన వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

శనివారం

08 ఆగస్టు 2026

సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు 8 | వెల 4/-

# బీసీల రక్షణకు ప్రత్యేక చట్టం.. ప్రకటించిన సీఎం చంద్రబాబు

**బీసీల సంరక్షణ కోసం ప్రత్యేక చట్టం తీసుకువస్తున్నట్లు సీఎం చంద్రబాబు వెల్లడి**

**ఇప్పటికే చట్టం ముసాయిదా సిద్ధమైందని చీరాలలో ప్రకటించిన ముఖ్యమంత్రి**

**బీసీ వర్గాల అభ్యున్నతికి పలు సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నట్లు స్పష్టీకరణ**

**చేనేత దినోత్సవం సందర్భంగా 'నేతన్న సేవలో' పథకం కింద రూ.179 కోట్లు విడుదల**

**ఆర్థిక కష్టాలున్నా అభివృద్ధి, సంక్షేమంలో రాజీపడబోమని చంద్రబాబు స్పష్టం**



రాష్ట్రంలోని వెనుకబడిన తరగతుల (బీసీల) సంక్షేమం, సంరక్షణే ధ్యేయంగా తమ కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని, వారి ప్రయోజనాలను కాపాడేందుకు త్వరలోనే ఒక ప్రత్యేక చట్టాన్ని తీసుకురానున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించారు. ఇప్పటికే 'బీసీ సంరక్షణ చట్టం' ముసాయిదా సిద్ధమైందని ఆయన వెల్లడించారు. శుక్రవారం బాపట్ల జిల్లా చీరాలలో 12వ జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన ఈ కీలక ప్రకటన చేశారు. బీసీలకు చట్టబద్ధమైన రక్షణ కల్పించడమే తమ ప్రభుత్వ బాధ్యత అని ఆయన స్పష్టం చేశారు. ఈ సందర్భంగా బీసీల అభ్యున్నతికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను చంద్రబాబు వివరించారు. "బీసీలకు కూటమి ప్రభుత్వం పూర్తి స్థాయిలో అండగా నిలుస్తుంది. వారి సంక్షేమంతో పాటు, రక్షణ కల్పించేందుకు ఈ చట్టాన్ని రూపొందిస్తున్నాం" అని ఆయన అన్నారు. కేవలం చట్టం మాత్రమే కాకుండా, వివిధ బీసీ వర్గాల అభివృద్ధికి ప్రత్యేక పథకాలను అమలు చేస్తున్నట్లు తెలిపారు. చేపల వేట నిషేధ సమయంలో 1.34 లక్షల మత్స్యకార కుటుంబాలకు రెండేళ్లలో రూ.505 కోట్లు అందించామని, వడ్డెరలకు మైనింగ్ లీజులు, గీత కార్మికులకు ఎక్సైజ్ షాపులు కేటాయించామని గుర్తుచేశారు. అంతేకాకుండా, సోలార్ రూఫ్‌టాప్ ఏర్పాటు చేసుకునే బీసీలకు 3 కిలోవాట్లకు అదనంగా రూ.20 వేల సబ్సిడీ ఇస్తున్నామని వివరించారు. రాష్ట్ర ప్రజలందరికీ రూ.2.5 లక్షల విలువైన యూనివర్సల్ హెల్త్ ఇన్సూరెన్స్ తీసుకువస్తున్నామని పేర్కొన్నారు. అంతకుముందు, జాతీయ చేనేత దినోత్సవాన్ని పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన 'నేతన్న సేవలో' పథకాన్ని ముఖ్యమంత్రి ప్రారంభించారు. ఈ పథకం కింద రాష్ట్రంలోని 71,536 అర్హులైన చేనేత కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.25 వేల చొప్పున, మొత్తం రూ.179 కోట్ల ఆర్థిక సాయాన్ని వారి ఖాతాల్లో జమ చేశారు. చేనేత వృత్తి

(మిగతా 2వ పేజీలో)



## 'మహాలక్ష్మి' పథకం విస్తరణ..
## మరో 5 లక్షల కుటుంబాలకు 500 గ్యాస్

**కొత్త రేషన్ కార్డులు జారీ చేయడంతో పెరిగిన అర్హుల సంఖ్య**

**కొత్త లబ్ధిదారుల జాబితా ఫైల్‌ను ఆర్థిక శాఖకు పంపిన పౌరసరఫరాలు**

**ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా 42.90 లక్షల కుటుంబాలకు అందుతున్న సబ్సిడీ**

**ఆర్థిక శాఖ ఆమోదం తర్వాత నేరుగా ఖాతాల్లోకి సబ్సిడీ జమ**

తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీలలో భాగంగా అమలు చేస్తున్న ప్రతిష్మాత్మక 'మహాలక్ష్మి' పథకాన్ని మరింత మందికి చేరువ చేసేందుకు చర్యలు వేగవంతం చేసింది. ఈ పథకంలో భాగమైన రూ.500కే గ్యాస్ సిలిండర్ సదుపాయాన్ని కొత్తగా మరో 5 లక్షలకు పైగా పేద కుటుంబాలకు విస్తరించాలని నిర్ణయించింది. ఇందుకు సంబంధించిన అర్హుల జాబితాను పౌరసరఫరాల శాఖ సిద్ధం చేసి, ఆమోదం కోసం ఆర్థిక శాఖకు పంపింది. ఆర్థిక శాఖ నుంచి గ్రీన్ సిగ్నల్ లభించి, నిధులు విడుదలైన వెంటనే కొత్త లబ్ధిదారులకు సబ్సిడీ అందనుంది. ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా

(మిగతా 2వ పేజీలో)

## జీహెచ్‌ఎంసీ ఎన్నికల్లో బీజేపీ ఒంటరి పోరు: రామచందర్‌రావు



**తెలంగాణలో ఎవరితోనూ పొత్తులు ఉండవని స్పష్టం చేసిన రామచందర్ రావు**

**రాష్ట్ర ప్రభుత్వ అవినీతిపై పోరాడాలని అధిష్ఠానం ఆదేశం**

**మండల, బూత్ స్థాయిలో పార్టీని బలోపేతం చేయడంపై దృష్టి**

**తెలంగాణలో డబుల్ ఇంజిన్ సర్కార్ ఏర్పాటు లక్ష్యమన్న నేతలు**




## తెలంగాణలో నిలిచిపోనున్న యాప్ ఆధారిత సేవలు.. నిరవధిక సమ్మెకు గిగ్ వర్కర్ల పిలుపు

**ఓలా, ఉబర్, స్విగ్గీ, జొమాటో సహా పలు సంస్థల సేవలు బంద్**

**సంక్షేమ బోర్డు ఏర్పాటు, కనీస ఛార్జీల ఖరారు చేయాలని డిమాండ్**

**ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చలేదని జేఏసీ ఆరోపణ**

**రాష్ట్రవ్యాప్తంగా 16 సంఘాలతో నిరవధిక సమ్మెకు పిలుపు**

## పౌరసత్వంపై ట్రంప్ కొత్త ఆంక్షలు

**బర్త్ టూరిజం కట్టడికి కార్యనిర్వాహక ఉత్తర్వులు**

**జన్మతః పౌరసత్వానికి అర్హతలపై పరిమితులు**

**విదేశీ ప్రభుత్వాల తరఫున లాబీయింగ్ చేసేవారి పిల్లలకూ వర్తింపు**

**గతంలో ట్రంప్ ఉత్తర్వులను కొట్టివేసిన సుప్రీంకోర్టు**

**ఏటా 2.5 లక్షల మంది చిన్నారులపై ప్రభావం ఉండొచ్చని అంచనా**

**వైట్‌హౌస్ బాల్‌రూమ్ నిర్మాణంపైనా కోర్టులో ఎదురుదెబ్బ**



వాషింగ్టన్: అమెరికాలో పుట్టిన ప్రతి బిడ్డకు జన్మతః పౌరసత్వం లభించే విధానంపై అధ్యక్షుడు డొ నాల్డ్ ట్రంప్ మరోసారి దృష్టి సారించారు. అమెరికా పౌరసత్వం పొందాలనే ఉద్దేశంతో విదేశీయులు అక్కడికి వచ్చి పిల్లలకు జన్మనిచ్చే 'బర్త్ టూరిజం 'ను నియంత్రించేందుకు

(మిగతా 2వ పేజీలో)





## భారతదేశ సాంస్కృతిక వారసత్వానికి చిహ్నం "చేనేత" కళ...!

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఆగస్టు 7

భారతదేశ సాంస్కృతిక వారసత్వానికి చిహ్నంగా నిలిచింది "చేనేత" కళ అని మున్సిపల్ చైర్మన్ కట్కం రవీందర్ అన్నారు. శుక్రవారం జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణంలోని పద్మశాలి సేవా సంఘం ఆధ్వర్యంలో చేనేత కార్మికులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ చెమట చుక్కల్ని చీరలుగా మలచి.. మనిషికి నాగరికతను అద్దింది నేత కార్మికులని పేర్కొన్నారు. దేశ వ్యాప్తంగా ప్రతి ఏడాది ఆగస్టు 7న జాతీయ చేనేత దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని తెలిపారు. ప్రాచీన కాలం నుంచే మన దేశంలో మగ్గాల ద్వారా చేనేత ఉత్పత్తి జరిగిందని మొదట్లో ఈ విధానంతో వస్త్ర ఉత్పత్తికి చాలా సమయం పట్టేదన్నారు. ఇంగ్లాండ్ కు చెందిన జాన్ కే 1733 లో ఫ్లై షటిల్ ను కనిపెట్టాక మగ్గం ద్వారా వస్త్రాల ఉత్పత్తి సామర్థ్యం బాగా పెరిగింది అన్నారు. 1801 లో జోసెఫ్ ఎం జాకార్డ్ పెద్ద డిజైన్లు రూపొందించే పరికరాన్ని తయారు చేయగా ప్రస్తుతం చేనేత రంగంలో ఉపయోగిస్తున్నారని ఆ పరికరాన్ని జాకార్డ్ గా పిలువ పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రాయికల్ పట్టణ పద్మశాలి సేవా సంఘం అధ్యక్షులు భోగ రాజేశం, మాజీ మున్సిపల్ చైర్మన్ మోర హన్మాండ్లు, ఉపాధ్యక్షులుగా దాసరి గంగాధర్, ప్రధాన కార్యదర్శి కడకుంట్ల నరేష్, కోశాధికారి ఆడెపు నర్సయ్య, పద్మశాలి యువజన సంఘం అధ్యక్షులు సామల్ల సతీష్, ఉపాధ్యక్షులు సింగని సతీష్, ప్రధాన కార్యదర్శి ఆడెపు రాజీవ్, కోశాధికారి బొమ్మ కంటి నవీన్, సంయుక్త కార్యదర్శి గంట్యాల ప్రవీణ్, మాజీ అధ్యక్షులు తాటిపాముల విశ్వనాథం, మున్సిపల్ కౌన్సిలర్లు, సంఘం సభ్యులు పాల్గొన్నారు.




## మాతృదేవోభవ అనాధ ఆశ్రమానికి నాగార్జున స్కూల్ విద్యార్థుల వితరణ

### చిన్నారుల్లో సేవాభావం పెంపొందించడానికి చారిటి డే

### నాగార్జున విద్యాసంస్థల చైర్మన్ జి. విఠల్ రెడ్డి

ఎల్బీనగర్,7 ఆగస్టు: వనస్థలిపురం లోని నాగార్జున మాంటిస్సోరి, ఐఐటి ఒలంపియాడ్ స్కూల్ విద్యార్థులు శుక్రవారం నాదర్గుల్ లోని మాతృదేవోభవ అనాధ ఆశ్రమానికి సందర్శించి 10 క్వింటాళ్ల బియ్యం, 60 కిలోల కందిపప్పు విరాళంగా అందజేశారు. నాగార్జున విద్యా సంస్థల చైర్మన్ గుమ్మికొండ విఠల్ రెడ్డి జన్మదినం సందర్భంగా పాఠశాలలో ఛారిటీ డే నిర్వహించారు. విద్యార్థుల నుంచి సేకరించిన సరుకులకు తోడు యజమాన్యం కొంత కలిపి అనాధ ఆశ్రమానికి విరాళంగా అందజేశారు. వనస్థలిపురంలోని నాగార్జున స్కూల్లో నిర్వహించిన చారిటీ డే కార్యక్రమంలో నాగార్జున విద్యాసంస్థల చైర్మన్ గుమ్మికొండ విఠల్ రెడ్డి మాట్లాడుతూ సమాజంలోని అభాగ్యుల పట్ల ప్రతి ఒక్కరు సేవా భావం కలిగి ఉండాలని అన్నారు. చిన్నారుల్లో సేవాభావం పెంపొందించడానికి తమ పాఠశాలల్లో ఏడాదిలో ఒకరోజు చారిటీ డే నిర్వహిస్తామని తెలిపారు. చిన్నారులకు సమాజం పట్ల అవగాహన కల్పించి వారిని ఉన్నత విలువలు కలిగిన పౌరులుగా తీర్చిదిద్దాలని విఠల్ రెడ్డి సూచించారు. చిన్నారుల వ్యక్తిత్వ వికాసానికి తమ విద్యాసంస్థలలో అధిక ప్రాధాన్యతను ఇస్తున్నామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాగార్జున విద్యాసంస్థల సీఈవో ఏ. శేషారావు, అకాడమిక్ డీన్ ఎస్. రాజశేఖర్, పాఠశాల వైస్ ప్రిన్సిపల్స్ ఏ. లక్ష్మీ, శ్రీవిద్య, ఇన్చార్జీలు, ఉపా ధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## 12వ జాతీయ చేనేత దినోత్సవ సందర్భంగా పంద్రాగస్టు బహుమతులు ప్రధానం



సంస్థాన్ నారాయణపురం ఆగస్టు 07 ( వార్త మిర్రర్): నారాయణపురం పుట్టపాక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో విద్యార్థిని విద్యార్థులకు వ్యాసరచన చిత్రలేఖనం పోటీలను జాతీయ రాష్ట్రపతి అవార్డు గ్రహీత లు ఆనందం నాగరాజు గజం భద్రయ్య మరియు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు హనుమంతు ఉపాధ్యాయుని ఉపాధ్యాయురాలు చేనేత గురించి మరియు తేలియా రుమాల్ విధానం గురించి అడిగి విద్యార్థులకు వివరించడం జరిగింది ప్లాస్టిక్ కవర్లను నివారించి చేనేత సంచులను వాడి పర్యావరణ పరిరక్షణ కాపాడాలని తెలియజేశారు పుట్టపాక లో తయారైన వస్త్రాలకు దేశ విదేశీ ఖండాంతరాలు దాటి పుట్టపాక ఖ్యాతిని తెచ్చిపెట్టినాయి నేటి విద్యార్థులు విద్యార్థులే రేపటి కాబోయే కొత్త డిజైనర్లుగా సృష్టించడం కొరకే ఈరోజు పోటీలు నిర్వహించడం జరిగింది ఈ పోటీల్లో విజయతలకి నిలిచిన విద్యార్థి విద్యార్థులకు పంద్రాగస్టు రోజు బహుమతి ప్రధానం జరుగుతుంది ఇప్పటికి పుట్టపాక గ్రామంలో ఇద్దరికి పద్మశ్రీలు శిల్ప గురు సంతక బీరు జాతీయ అవార్డులు మెరిట్ సర్టిఫికెట్లు కొండా లక్ష్మణ్ బాపూజీ అవార్డులు రావడం జరిగింది



## ఎస్ఎఫ్ఐ విద్య--వైజ్ఞానిక శిక్షణాతరగతులను జయప్రదం చేయండి

దేవరకొండ,ఆగస్టు 07 వార్త మిర్రర్::మునుగోడు నియోజకవర్గం,నాంపల్లి మండల కేంద్రంలో ఈ నెల 8, 9 తేదీలలో నిర్వహించనున్న ఫాఖీ× విద్య--వైజ్ఞానిక శిక్షణా తరగతులను జయప్రదం చేయాలని విద్యార్థులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చింది. ఈ సందర్భంగా దేవరకొండ డివిజన్ కేంద్రంలో శిక్షణా తరగతులకు సంబంధించిన కరపత్రాలను ఎస్ఎఫ్ఐ డివిజన్ నాయకత్వం ఆవిష్కరించిన. అనంతరం ఎస్ఎఫ్ఐ దేవరకొండ డివిజన్ కార్యదర్శి బుడిగ వెంకటేష్ మాట్లాడుతూ నేటి విద్యా రంగంలో జరుగుతున్న పరిణామాలు, శాస్త్రీయ దృక్పథం,రాజ్యాంగ విలువలు,విద్యార్థి ఉద్యమాల చరిత్ర,సామాజిక బాధ్యతలపై దేశ రాష్ట్ర రాజకీయాలు విద్యారంగంపై ఎదురైతున్న సవాళ్లు సమస్యలను చర్చించి భవిష్యత్తులో చేపట్టే ఉద్యమాలను కార్యచరణను ఈ శిక్షణా తరగతుల్లో చర్చలు, అవగాహన పంపించడం జరుగుతుందని అన్నారు అందువల్ల దేవరకొండ డివిజన్ పరిధిలోని ఎస్ఎఫ్ఐ కార్యకర్తలు, విద్యార్థులు ఈ శిక్షణా తరగతులకు హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ డివిజన్ నాయకులు,రామావత్ రాజేష్,ఆంబోత్ శివ,ఎన్నుపోతుల పరమేష్, జైరాం, మనోహర్, ఆంజనేయులు, అరవింద్, అశ్విని, అంజల్లి మధు ప్రియా, అంకిత, గీత సంతోష, జశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.

# లార్డ్స్ జాయ్ హై స్కూల్లో ఘనంగా బోనాల వేడుకలు

బాలాపూర్, మన వార్త మిర్రర్

తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బోనాల పండుగను లార్డ్స్ జాయ్ హై స్కూల్లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు బోనాల పండుగ విశిష్టత, తెలంగాణ సంస్కృతిలో దాని ప్రాధాన్యత, ఆచార సంప్రదాయాల గురించి పాఠశాల యాజమాన్యం అవగాహన కల్పించింది. విద్యార్థులు సంప్రదాయ దుస్తుల్లో పాల్గొని బోనాల పండుగను ఉత్సాహంగా జరుపుకున్నారు. పండుగ వెనుక ఉన్న సాంస్కృతిక, ఆధ్యాత్మిక విశిష్టతను విద్యార్థులకు వివరించడం ద్వారా మన సంస్కృతి, సంప్రదాయాలను భవిష్యత్ తరాలకు పరిచయం చేయాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ సిద్ధల బీరప్ప , వైస్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి , డైరెక్టర్ శ్రీమతి శిలాత , డీన్ సతీష్ కుమార్ , ప్రిన్సిపల్ శ్రీనీలు పాల్గొని విద్యార్థులను అభినందించారు. విద్యార్థుల్లో మన సంస్కృతి, సంప్రదాయాల పట్ల గౌరవాన్ని పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని పాఠశాల యాజమాన్యం పేర్కొంది. చిన్నారుల ఆనందోత్సాహాల మధ్య బోనాల వేడుకలు ఘనంగా ముగిశాయి.




## నా జన్మదిన సందర్భంగా శాలువాలు, బొకేలు వద్దు... విద్యార్థులకు ఉపయోగపడే వస్తువులను గిఫ్టుగా ఇవ్వండి.!

### మీరు అందించే ప్రతి వస్తువు విద్యార్థులకు ఉపయోగపడాలి- డాక్టర్ ర్యాకల శ్రీనివాస్



యాదాద్రి మన వార్త మిర్రర్ ప్రతినిధి

భారత రాష్ట్ర సమితి జిల్లా నాయకులు, సామాజికవేత్త, డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ జన్మదిన సందర్భంగా వారిని కలిసి విషెస్ చెప్పే ప్రతి ఒక్కరు శాలువాలతో, బొకేలతో కాకుండా ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు ఉపయోగపడే నోటు పుస్తకాలు, పెన్సిళ్లు, పెన్నులు, మహనీయుల పుటములు, ఎగ్జామ్ ప్యాడ్లు ,చదువుకునే విద్యార్థులకు సంబంధించిన వస్తువులను తీసుకొచ్చి నాకు జన్మదిన శుభాకాంక్షలు తెలపాలని తెలిపారు బిఆర్ఎస్ జిల్లా నాయకులు, సామాజికవేత్త, డాక్టర్ ర్యాకల శ్రీనివాస్

## సామాజికవేత్త బిఆర్ఎస్ జిల్లా నాయకులు డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ గారి జన్మదిన వేడుకలకు ప్రత్యేక ఆహ్వానం



నేడు 08-08-2026 శనివారం రోజున ఉదయం 10:30 గంటలకు యాదాద్రి భువనగిరి జిల్లా బిఆర్ఎస్ పార్టీ ఆఫీస్ లో ర్యాకల జన్మదిన వేడుకలుబిఆర్ఎస్ జిల్లా నాయకులు, సామాజికవేత ర్యాకల శ్రీనివాస్ జన్మదిన వేడుక సందర్భంగా పార్టీ ఆఫీసులో కేక్ కటింగ్ మరియు అనాధాశ్రమంలో పండ్లు పంపిణీ కార్యక్రమం జరుగును.. ...ఇట్టి కార్యక్రమానికి బిఆర్ఎస్ జిల్లా నాయకులు మాజీ ప్రజాప్రతినిధులు సీనియర్ నాయకులు మరియు మండల నాయకులు మరియు బిఆర్ఎస్ ఎంపిటిసిలు సర్పంచులు గ్రామ శాఖ అధ్యక్షులు పాల్గొని ఈ కార్యక్రమం జయప్రదం చేయవలసిందిగా కోరుతున్నాం

**యాదాద్రి భువనగిరి జిల్లా భారత రాష్ట్ర సమితి పార్టీ నాయకులు**

# అమ్మవారిపై ప్రజల ఆచశీచలభక్తికి ప్రతీక, ఈ బోనాల పండగ

### కృష్ణవేణి పాఠశాల డైరెక్టర్ జూపల్లి తిరుపతిరావు



వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఆగస్టు 7

తెలంగాణ సంస్కృతి వైభవానికి, భక్తి కృతజ్ఞత, సమాజ ఐక్యత, ప్రాచీన సాంప్రదాయాల వారసత్వానికి, అమ్మవారిపై ప్రజల ఆచశీచల భక్తికి ప్రతీక ఈ బోనాలపండగ అని కృష్ణవేణి టాలెంట్ స్కూల్ డైరెక్టర్ జూపల్లి తిరుపతిరావు అన్నారు. జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణ కేంద్రంలో కృష్ణవేణి పాఠశాల విద్యార్థులు శుక్రవారం రోజున తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాల వైభవాన్ని ప్రతిబింబిస్తూ విద్యార్థులు నిర్వహించిన ఊరేగింపు పట్టణ ప్రజలను ఎంతగానో ఆకట్టుకుంది. స్కూల్ విద్యార్థినీలు, ఉపాధ్యాయురాళ్లు అమ్మవారి రూపం అలంకరించుకొని భక్తితో బోనాలను తలపైనెత్తుకొని డప్పు చప్పులతో పట్టణప్రధాన వీధుల్లో ర్యాలీగా బయలుదేరి పలుకూడల్లో పోతురాజుల విన్యాసాలు, భవిష్యవాణి వినిపించే వేడుక, బాలికలు వేప కొమ్మలు చేతపట్టుకుని (అమ్మవారి వేషధారణతో) మహంకాళి సాంప్రదాయ బృందనృత్యాలు చేసి పండుగ విశిష్టతను ప్రజలకు చాటి చెప్పారు. అనంతరం స్థానిక పోచమ్మ ఆలయానికి చేరుకుని భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలను చేసి అమ్మవారికి బోనాలు సమర్పించారు. అనంతరం పాఠశాల డైరెక్టర్ జూపల్లి తిరుపతిరావు మాట్లాడుతూ ప్రతి ఏడాది ఆషాడ మాసంలో అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించు సంప్రదాయ పండుగనే ఈ బోనాల పండగ, తెలంగాణ సంస్కృతిక వైభవానికి అమ్మవారి పై భక్తులకు ఉండే ఆచశీచల భక్తికి ప్రతీక అమ్మవారిని ఆరాధించడం ద్వారా ఆరోగ్యం, ఆనందం, ఐశ్వర్యం, దుష్టశక్తుల నుంచి రక్షణ లభిస్తుందని మన అందరి విశ్వాసం అని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ జూపల్లి వేణురావు, ఉపాధ్యాయ బృందం, పోషకులు, పుర ప్రముఖులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



# బిసి, ఓబిసి మహాసభ విజయవంతం

### వీరమల్ల కార్తీక్ గౌడ్

ప్రత్యేక ప్రతినిధి( వార్త మిర్రర్ ) ఆగస్టు 07 :జాజుల శ్రీనివాస్ గౌడ్ నాయకత్వంలో బెంగళూరులో ఘనంగా 11వ ఓబీసీ జాతీయ మహాసభబీసీల హక్కుల సాధనకు ఐక్య ఉద్యమమే మార్గం వీరమల్ల కార్తీక్ గౌడ్ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ నాయకత్వంలో బెంగళూరులో నిర్వహించిన 11వ ఓబీసీ జాతీయ మహాసభ ఘనంగా జరిగింది. ఈ మహాసభకు బీసీ యువజన సంఘం మునుగోడు నియోజకవర్గం అధ్యక్షులు వీరమల్ల కార్తీక్ గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్తీక్ గౌడ్ మాట్లాడుతూ.. దేశవ్యాప్తంగా ఉన్న బీసీల హక్కులు, సమస్యలు, విద్య, ఉద్యోగాలు, రాజకీయ ప్రాతినిధ్యం, జనాభా ప్రాతిపదికన న్యాయమైన వాటా వంటి కీలక అంశాలపై జాతీయ స్థాయిలో చర్చ జరగడం అభినందనీయమన్నారు. జాజుల శ్రీనివాస్ గౌడ్ నాయకత్వంలో బీసీల హక్కుల కోసం కొనసాగుతున్న ఉద్యమం దేశవ్యాప్తంగా బీసీలను ఐక్యం చేస్తోందన్నారు. బీసీలు కేవలం ఓటు బ్యాంకుగా కాకుండా అధికారంలో సముచిత భాగస్వాములుగా ఎదగాలని ఆయన అన్నారు. ఈమహాసభకు కర్ణాటక ముఖ్యమంత్రి డీకే శివకుమార్ కూడా హాజరై బీసీల సమస్యలు, సామాజిక న్యాయం తదితర అంశాలపై జరిగిన కార్యక్రమంలో పాల్గొనడం ప్రత్యేకతగా నిలిచిందన్నారు. బీసీల జనాభా లెక్కలను నిర్వహించి, జనాభా ప్రాతిపదికన విద్య, ఉద్యోగాలు, రాజకీయ రంగాల్లో తగిన ప్రాతినిధ్యం కల్పించాలని వీరమల్ల కార్తీక్ గౌడ్ డిమాండ్ చేశారు. బీసీల హక్కుల సాధన కోసం తెలంగాణ నుంచి కూడా ఐక్యంగా




పోరాటాన్ని కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ఈ మహాసభలో మునుగోడు నియోజకవర్గ నాయకులు అనిల్, మధు, చరణ్, సంపత్ తదితరులు పాల్గొన్నారు. బీసీల ఐక్యతే మన బలం -- హక్కుల సాధనే మన లక్ష్యం అనే నినాదంతో భవిష్యత్తులో మరింత బలమైన ఉద్యమాలను చేపడతామని వీరమల్ల కార్తీక్ గౌడ్ తెలిపారూ

# దేవరకొండ ఆర్డీవోకు 5 వ కౌన్సిలర్ శ్రీ కన్య ఫిర్యాదు

### ప్రోటోకాల్ ను విస్మరించిన మున్సిపల్ అధికారులు

### ప్రజాప్రతినిధిని పక్కన పెట్టి అధికారిక కార్యక్రమం..?

### "ఎన్నికైన కౌన్సిలర్‌కు సమాచారం లేకుండానే ప్రభుత్వ కార్యక్రమం..!"

### "ప్రోటోకాల్ ఉల్లంఘనతో పాటు గిరిజన ప్రజాప్రతినిధిపై వివక్ష జరిగిందా..?

### "ప్రజాప్రతినిధిని పక్కన పెట్టిన అధికారులపై విచారణ చేపట్టాలి

దేవరకొండ ఆగస్టు 07 వార్త మిర్రర్::దేవరకొండ మున్సిపాలిటీ 5వ వార్డు కౌన్సిలర్ నేనావత్ శ్రీ కన్యకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా తడి-పొడి చెత్త నిర్వహణపై అవగాహన కార్యక్రమం నిర్వహించడంపై వివాదం చెలరేగింది. ఈ వ్యవహారంపై 5వ వార్డు కౌన్సిలర్ శ్రీకన్యా దేవరకొండ ఆర్డీవోకు లిఖితపూర్వక ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా 5వ వార్డ్ కౌన్సిలర్ శ్రీ కన్య మాట్లాడుతూవార్డుకు ఎన్నికైన ప్రజాప్రతినిధిని పూర్తిగా విస్మరించడం ప్రజాస్వామ్య విలువలకు, స్థానిక సంస్థల ప్రోటోకాల్‌కు విరుద్ధమని ఆమె ఆరోపించారు. తాను గిరిజన (ఎస్టీ) వర్గానికి చెందిన ప్రజాప్రతినిధినని, తనను ఉద్దేశపూర్వకంగా పక్కన పెట్టి వివక్ష చూపినట్లు వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఘటనపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చట్టపరమైన, శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని, ఇకపై ప్రజాప్రతినిధులకు సమాచారం ఇవ్వకుండా ఎలాంటి అధికారిక కార్యక్రమాలు నిర్వహించకుండా స్పష్టమైన ఆదేశాలు జారీ చేయాలని ఆర్డీవోను కోరారు.






# కర్ణాటక క్యాబినెట్ మంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన పుట్టరంగశెట్టి సగర కు శుభాకాంక్షలు తెలియజేసిన- తెలంగాణ రాష్ట్ర సగర సంఘం

## పుట్టరంగశెట్టి భవిష్యత్ లో రాజకీయంగా మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించిన- ఉప్పరి శేఖర్ సగర

మన వార్త మిర్రర్ తెలంగాణ స్టేట్ బ్యూరో

కర్ణాటక రాష్ట్రంలో రాజకీయంగా ఎదురు లేని నాయకునిగా ఎదిగి కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వ క్యాబినెట్ లో రెండవ సారి మంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన పుట్టరంగశెట్టి సగర గారికి తెలంగాణ సగర సంఘం రాష్ట్ర నాయకులు శుభాకాంక్షలు తెలియజేశారు. గురువారం కర్ణాటక రాష్ట్రం చామరాజనగర నియోజకవర్గం తన స్వగ్రామం ఉప్పినమోలే లో మంత్రి గారిని తెలంగాణ అధ్యక్షులు ఉప్పరి శేఖర్ సగర, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌరక్క సత్యం సగర, రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి బంగారి ఆంజనేయులు సగర కలిసి శాలువాతో సత్కరించి పూల బోకే అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. వరుసగా నాలుగు సార్లు ఎం ఎల్ ఏ గా విజయం సాధించి చరిత్ర సృష్టించి రెండవ సారి మంత్రిగా పుట్టరంగశెట్టి సగర ప్రమాణస్వీకారం చేయడం సగర జాతికి గర్వకారణమని, భవిష్యత్తులో రాజకీయంగా మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని తెలంగాణ సగర సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఉప్పరి శేఖర్ సగర ఆకాంక్షించారు. మంత్రిని కలిసిన వారిలో తెలంగాణ రాష్ట్ర సగర సంఘం నాయకులతో పాటు



కర్ణాటక సగర సంఘం ప్రధాన కార్యదర్శి 1 ఉప్పర్ వెంకోభ సగర, ప్రధాన కార్యదర్శి 2 ఉలిబెట్ట బన్నప్ప సగర, రాంచందర్ సగర, ప్రొఫెసర్ నంజోండ స్వామి సగర, రిటైర్ డీఎస్పీ మల్లాశెట్టి సగర తదితరులు ఉన్నారు.

# జమ్మలమడక గ్రామంలో దేశం కోసం మధ్యవర్తుత్వం 3.0 అవగాహన ర్యాలీ

## మధ్యవర్తిత్వం ద్వారానే సామరస్యంగా సమస్యలు పరిష్కారం- మెట్టు గోవిందరెడ్డి




మాచర్ల మన వార్త మిర్రర్ ప్రతినిధి

మాచర్ల మండలం జమ్మలమడక గ్రామంలో దేశం కోసం మధ్యవర్తిత్వం 3.0కార్యక్రమం . మధ్యవర్తిత్వం ద్వారా సమయాన్ని, డబ్బుని ఆదా చేసుకొని ప్రశాంతమైన జీవనం కొనసాగించవచ్చని మాచర్ల మండల న్యాయ సేవా కమిటీ సభ్యులు, పల్నాడు జిల్లా దిశ కమిటీ మెంబర్, శ్రీ రామకృష్ణ సేవా సమితి అధ్యక్షులు మెట్టు గోవిందరెడ్డి అన్నారు. దేశం కోసం మధ్యవర్తిత్వం 3.శీలో భాగంగా శుక్రవారం మాచర్ల మండలం జమ్మలమడక గ్రామంలో జరిగిన కార్యక్రమంలో ప్రసంగిస్తూ చిన్న ,చిన్న సమస్యలకు గొడవలు పెట్టుకుని కక్షలు, కార్పన్యాలకు లోనై జీవితాన్ని నాశనం చేసుకోకుండా మధ్యవర్తిత్వం ద్వారా సమస్యలు పరిష్కరించుకోవాలని ఆయన అన్నారు. కేంద్ర న్యాయ సేవా కమిటీ వారి యొక్క ఆదేశాల మేరకు ,రాష్ట్ర న్యాయ సేవా కమిటీ వారి ఆదేశాల మేరకు మరియు జిల్లా న్యాయ సేవ కమిటీ వారి ఆదేశాల మేరకు మాచర్ల మండల న్యాయ సేవ కమిటీ వారి ఆధ్వర్యంలో ఆగస్టు 1 తేదీ నుండి 7 తేదీ వరకు గ్రామాలలో దేశం కోసం మధ్యవర్తిత్వం 3.0 కార్యక్రమం పై అవగాహన



ఏర్పాటు చేస్తున్నట్లు గోవింద రెడ్డి తెలిపారు. అనంతరం జమ్మలమడక గ్రామంలోని జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యార్థిని ,విద్యార్థులు చేత ర్యాలీ నిర్వహించి జమ్మలమడక గ్రామంలోని ప్రజలకు దేశం కోసం మధ్యవర్తిత్వం 3.ఓ కార్యక్రమం పై ప్రజలకు అవగాహన కల్పిస్తూ ర్యాలీ నిర్వహించి కరపత్రాలు పంచిపెట్టారు. అనంతరం మెట్టు గోవిందరెడ్డి మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే గొడవలు పెట్టుకోకుండా నైతిక ఆధ్యాత్మిక విలువలతో మెలగాలని మీరు గొడవలు పెట్టుకుని ఆ గొడవలను మీ తల్లిదండ్రుల దగ్గరకు తీసుకెళ్లి వాటిని పెద్దవి చేసి పోలీస్ స్టేషన్ల చుట్టూ ,కోర్టుల చుట్టూ తిరుగుతూ ఇబ్బంది పడవద్దు అని గోవింద రెడ్డి తెలియజేశారు. అంతేకాకుండా మీరు ఇక్కడ జరిగినటువంటి దేశం కోసం మధ్యత్వం 3.శీ కార్యక్రమాన్ని మీ తల్లిదండ్రులకు తెలియజేసి పోలీస్ స్టేషనులకు , కోర్టులకు వెళితే వచ్చేటటువంటి ఇబ్బందులు వారికి తెలియజేసి మధ్యవర్తిత్వం ద్వారా సమస్యలను పరిష్కరించుకోవాలని మీరు తల్లిదండ్రులకు తెలియజేయాలని గోవిందరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంటెన్షిప్ చేస్తున్న జూనియర్ లాయర్ రాజేశ్వరి ,పాఠశాల ఇన్చార్జి హెచ్ఎం ఆర్. బుచ్చిబాబు, సిహెచ్ కెనడీ మాస్టారు, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు ,విద్యార్థిని ,విద్యార్థులు జమ్మలమడక గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# జిల్లా వ్యాప్తంగా సీసీటీవీ కెమెరాల ఏర్పాటు, మరమ్మత్తులు అవగాహన కార్యక్రమాలు

## "ప్రతి కెమెరా ఒక భద్రతా కవచం -- సురక్షిత యాదాద్రి కోసం అందరం కలిసి ముందుకు సాగుదాం"




యాదాద్రి మన వార్త మిర్రర్ ప్రతినిధి

యాదాద్రి భువనగిరి జిల్లా ఎస్పీ అక్షాన్ష్ యాదవ్, ఐపీఎస్ గారి ఆదేశాల మేరకు జిల్లా పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో సీసీటీవీ కెమెరాల ఏర్పాటు, మరమ్మత్తులు మరియు సీసీటీవీల ప్రాముఖ్యతపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమంలో భాగంగా పోలీసులు గ్రామాలు, కాలనీలు, వ్యాపార సంస్థలు, విద్యాసంస్థలు మరియు ఇతర ముఖ్య ప్రాంతాలను సందర్శించి ఇప్పటికే ఏర్పాటు చేసిన సీసీటీవీ కెమెరాల పనితీరును పరిశీలించారు. పనిచేయని కెమెరాలను వెంటనే మరమ్మత్తు చేయాలని సంబంధిత యజమానులకు సూచించడంతో పాటు, అవసరమైన ప్రాంతాల్లో కొత్త సీసీటీవీ కెమెరాలను




ఏర్పాటు చేయాలని ప్రజలకు అవగాహన కల్పించారు.సీసీటీవీ కెమెరాల ద్వారా నేరాల నివారణ, నేరస్థుల గుర్తింపు, దర్యాప్తులో కీలక ఆధారాల సేకరణ, అనుమానాస్పద కదలికల పర్యవేక్షణ మరియు ప్రజల భద్రతను మరింత బలోపేతం చేయవచ్చని పోలీసులు వివరించారు. ప్రతి ఇల్లు, దుకాణం, వ్యాపార సంస్థ, అపార్ట్మెంట్ మరియు గ్రామంలోని ప్రధాన కూడళ్ల వద్ద సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేసి వాటిని ఎల్లప్పుడూ పనిచేసే స్థితిలో ఉంచాలని సూచించారు.అదేవిధంగా గ్రామ ప్రజాప్రతినిధులు, వ్యాపారులు, విద్యాసంస్థల నిర్వాహకులు మరియు ప్రజలందరూ సీసీటీవీ కెమెరాల ఏర్పాటుకు సహకరించి, సురక్షిత సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని జిల్లా పోలీసులు విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ అక్షాన్ష్ యాదవ్, ఐపీఎస్ మాట్లాడుతూ, నేరాల నియంత్రణలో సీసీటీవీ కెమెరాలు అత్యంత కీలక పాత్ర పోషిస్తున్నాయని, ప్రజల భాగస్వామ్యంతో జిల్లాలో సీసీటీవీ నెట్వర్క్ను మరింత విస్తరించి యాదాద్రి భువనగిరి జిల్లాను మరింత సురక్షిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని పిలుపునిచ్చారు

# పంట పొలాలను సందర్శించిన పొలాస శాస్త్రవేత్తలు

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఆగస్టు 7

శుక్రవారం రోజన " పొలాస పరిశోధన స్థానం దత్తత గ్రామమైన జగిత్యాల జిల్లా రాయికల్ మండలం ఆలూరులో వివిధ పంట పొలాలను పొలాస పరిశోధన శాస్త్రవేత్తలు డా. కే. స్వాతి, డా. వై. స్వాతి సందర్శిడం జరిగింది. ఈ క్షేత్ర సందర్శణలో భాగంగా మొక్కజొన్న కత్తెర పురుగుకి, చిక్కుడులో కాయతొలుచు పురుగుల నివారణకు ఇమామేక్టిన్ బెంజోయేట్ 0.4 గ్రాల చొప్పున, పసుపులో మర్రి ఆకుతెగులకి ప్రొపికోనజోలు 1 మీ. లి చొప్పున, ఆయిల్ పాము తోటలలో గెలలు కుళ్లడం నివారణకు మంకోజెబ్ ం కార్బెండాజెమ్ 2.5గ్రా ల చొప్పున లీటర్ నీటికి కలుపుకొని పిచికారీ చేయవలసిందిగా సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం పొలాస నుండి శాస్త్రవేత్తలు డా. కే. స్వాతి, డా. వై. స్వాతి, గ్రామ రైతులు రాజు గారు, లక్ష్మినారాయణ, ఆదిరెడ్డి, శేఖర్, మల్లారెడ్డి పాల్గొన్నారు.



# జాతీయ పురస్కార గ్రహీత కు సన్మానం

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఆగస్టు 7 జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కు చెందిన తెలుగు పండితులు, రచయిత, చెరుకు మహేశ్వర శర్మ ఇటీవల జాతీయ తెలుగు సారస్వత పరిషత్ ఆధ్వర్యంలో ఢిల్లీలోని ఆంధ్రభవన్ లో కేంద్ర ఉక్కు గనులు, భారీ పరిశ్రమల శాఖ మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ పార్లమెంటు సభ్యులు బీద మస్తాన్ రావు, కె లక్ష్మణ్, మాగుంట శ్రీనివాసులురెడ్డి తదితరుల చేతులమీదుగా 'జాతీయ వాగ్దేవి విశేష ప్రతిభ పురస్కారం'బిఅందుకున్నారు .అవార్డు అందుకున్న చెరుకు మహేశ్వర శర్మను శుక్రవారం రాయికల్ లైయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు వాసం ప్రసాద్, ప్రధాన కార్యదర్శి కనపర్తి శ్రీనివాస్, కోశాధికారి సుధవేని మురళి సభ్యులు మచ్చ శేఖర్, ఆదిరెడ్డి, సుదర్శన్ రెడ్డి,కట్ల నర్సయ్య పాఠశాల సముదాయం ప్రధానోపాధ్యాయులు కాపు శ్రీనివాస్, ఉపాధ్యాయులు పి.రాజశేఖర్, ఎ.పద్మ, యం.డి.రాజమహ్మద్, బి.శాంతయ్య, సి.ఆర్పి కె.రవీందర్ తదితరులు పాల్గొన్నారు.



# నేతన్నని కాపాడుకోవాలి... చేనేతను బతికించుకోవాలి.!

## కొండ లక్ష్మణ్ బాపూజీ అవార్డ్స్ అందుకున్న నేతన్నలకు అభినందనలు- ఐటి పాముల విజయ్ కుమార్



యాదాద్రి మన వార్త మిర్రర్ ప్రతినిధి

మన సంస్కృతి, సాంప్రదాయాలను ప్రపంచానికి చాటుతున్న నేతన్నల కళా నైపుణ్యానికి వారి కష్టానికి నేడు జాతీయ చేనేత దినోత్సవ సందర్భంగా నేతలకు శుభాకాంక్షలు తెలిపారు, కొండ లక్ష్మణ్ బాపూజీ అవార్డ్స్ అందుకున్న నేతన్నలకు అభినందనలు తెలిపారు. తెలంగాణ ఉద్యమ నాయకులు, జాతీయ చేతివృత్తుల ఐక్యవేదిక పార్టీ రాష్ట్ర అధ్యక్షులు ఐటిపాముల విజయ్ కుమార్ వారు ఈ సందర్భంగా మాట్లాడుతూ చేనేత రంగం అభివృద్ధికి సంక్షేమానికి ప్రతి ఒక్కరు అండగా నిలవాలని "నేతన్న బతికితేనే... చేనేత కళ బతుకుతుందని" పేర్కొన్నారు గత కెసిఆర్ ప్రభుత్వంలో నేతన్నకు చేయూత, నూలు సబ్సిడీ, బతుకమ్మ చీరలు, వర్కర్ టు ఓనర్ వంటి పథకాలతో చేనేత రంగానికి ఊపిరి పోసిందని నేడు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను మార్చి ఆ పథకాలన్నిటినీ నిలిపివేసి నేతన్న జీవితాలను తీవ్ర సంక్షోభంలోకి నెట్టిందని విమర్శించారు. తెలంగాణ కోసం పోరాడిన నేతన్నలు నేడు తమ బతుకుల కోసం పోరాడాల్సిన దుస్థితి ఏర్పడిందని రాష్ట్రంలో మగ్గాలు మూగబోతున్నాయని కార్మికుల్లో వలసలు, అప్పులు, ఆత్మహత్యలు పెరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. సమాజానికి బట్టనేసి ఇచ్చి చేతులను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వాలపైన ఉందని రాజకీయాలకు అతీతంగా స్పందించి చేనేతరంగానే తక్షణమే ఆదుకోవాలని కార్మికులకు భరోసా కల్పిస్తూ చేనేత రంగానికి పునర్ వైభవం తీసుకురావాలని ఐటి పాముల విజయకుమార్ డిమాండ్ చేశారు




# ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఆగస్టు 7

ఉపాధ్యాయుల సమస్యలను ప్రభుత్వం నిర్లక్ష్యం చేయకుండా వెంటనే పరిష్కరించాలని తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి బోగ రమేష్ అన్నారు. ఉపాధ్యాయ, విద్యా రంగ సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన నాలుగు దశల ఆందోళన కార్యక్రమంలో భాగంగా శుక్రవారం తాట్లవాయి కాంప్లెక్స్ పరిధిలోని ఉపాధ్యాయులు భోజన విరామ సమయంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉపాధ్యాయుల ప్రధాన డిమాండ్లలో 11వ పీఆర్సీని వెంటనే అమలు చేయడం, పెండింగ్లో ఉన్న డీఏ బకాయిలను విడుదల చేయడం, సీపీఎస్ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించడం, విద్యా రంగానికి రాష్ట్ర బడ్జెట్లో 20 శాతం నిధులు కేటాయించడం ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రవీందర్, శ్రీధర్, హరీష్, సుజాత, నరేష్, రాజేష్, జాఫర్, సతీష్, ప్రతాప్, అనిల్, కృష్ణవేణి, అనిత, సంజీవ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.




# తల్లిపాల వారోత్సవాల ముగింపు కార్యక్రమం...

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఆగస్టు 7

జగిత్యాల జిల్లా రాయికల్ మండలం ఇటిక్యాల గ్రామంలో శుక్రవారం రోజున తల్లిపాల వారోత్సవాలు కార్యక్రమంలో భాగంగా ఎస్ .హెచ్. జి మహిళా సంఘాల సభ్యులను సమావేశపరిచి తల్లిపాల ప్రాముఖ్యత గూర్చి, తల్లిపాల వలన కలిగే లాభాలు, తల్లి బిడ్డ క్షేమం గురించి ముర్రుపాలు ప్రాముఖ్యత, పాలలో ఉండే పోషకాల గురించి వివరంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి తోట రాజేష్, అంగన్వాడి టీచర్స్ బుజ్జమ్మ, సహారా, సుజాత, అనురాధ, రమ్య, వివోఏలు బోగ లావణ్య, రాధ, చంద రాధా, మరిపెల్లి మాధురి, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.



# జీయర్ స్వామివారి 70,వ తిరునక్షత్ర శ్రీరామ హృదయ కలశ యాత్ర...

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఆగస్టు ఆగస్టు 7

శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన్న శ్రీమన్నారాయణ రామానుజ జీయర్ స్వామివారి 70వ తిరునక్షత్ర మహోత్సవాల సందర్భంగా వికాస తరంగిణి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న "శ్రీరామ హృదయ కలశ యాత్ర -- శ్రీరామ పాదయాత్ర" తాట్లవాయి గ్రామంలోని శ్రీరామచంద్ర స్వామివారి ఆలయంలో భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా జరిగింది. వికాస తరంగిణి బాధ్యులు వేల్పుల స్వామి యాదవ్ అర్చకులు చిలుకమర్రి శ్యామ సుందర్ ఆచార్య కు కలశాన్ని అందజేశారు. గ్రామ సర్పంచ్ ఆకుల మల్లేశం, ఉపసర్పంచ్ మారుపాక నారాయణ, భక్తులు గ్రామపంచాయతీ నుండి ఆలయం వరకు శ్రీరామ హృదయ కలశం, చిన్న జీయర్ స్వామివారి చిత్రపటాన్ని "జై శ్రీరామ్" నామస్మరణలతో కలశాన్ని ఆలయానికి తీసుకెళ్లగా, ఆలయ అర్చకులు శ్యామసుందరాచార్యులు ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులచే శ్రీరామ అనిపించుకుంటూ అక్షింతలు కలశంలో వేయించి తీర్థప్రసాదాలు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, జూలై 29 నుంచి అక్టోబర్ 26 వరకు 90 రోజులపాటు ప్రతి గ్రామంలో శ్రీరామ పాదయాత్ర, ఇంటింటి సత్సంగం, విష్ణుసహస్రనామ పారాయణం, శ్రీరామ నామసంకీర్తనం నిర్వహించి ఆధ్యాత్మిక చైతన్యం పెంపొందించడమే లక్ష్యమన్నారు. దేశంలో సమృద్ధిగా వర్షాలు కురవాలని, భారత్ విశ్వగురువుగా ఎదగాలని, ధర్మస్థాపన, ధర్మపాలకుల రక్షణతో పాటు దేశద్రోహ, తీవ్రవాద, విదేశీ శక్తుల కుట్రలు భగ్నం కావాలని ఈ యాత్ర సాగుతోందన్నారు. మండలంలోని గ్రామాల కలశాలను హైదరాబాద్లో జీయర్ స్వామివారి సప్తతి మహోత్సవాల్లో సాకేత శ్రీరాముడికి 1008 శ్రీరామ హృదయ కలశాలతో జరిగే మహాభిషేకంలో సమర్పిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గంగాధర్, మహిపాల్, ప్రశాంత్ రావు, పద్మావతి, మణెమ్మ, సుజాత, లత, సునీత, లక్ష్మి, గంగు, అభిరామ్, ఆర్ఎస్ఎస్ జిల్లా సహకార్యవాహ్ నూతికట్ల సత్యం, గోపాల్ రావు, వెంకట్, నీరజ, ప్రజాప్రతినిధులు, ఆలయ కమిటీ సభ్యులు, మహిళలు, భక్తులు పాల్గొన్నారు.



# ఎవరా గూఢచారి?



కల్యాణ్‌రామ్ కథానాయకుడిగా నటిస్తున్న తాజా చిత్రం 'డెవిల్'. 'ది బ్రిటీష్ సీక్రెట్ ఏజెంట్' ఉపశీర్షిక. స్వీయ దర్శకనిర్మాణంలో అభిషేక్ నామా తెరకెక్కిస్తున్నారు. పీరియాడిక్ స్పై థ్రిల్లర్ కథాంశమిది. సంయుక్తా మీనన్ కథానాయిక. ఈ చిత్రాన్ని ఈ నెల 29న ప్రపంచవ్యాప్తంగా భారీ స్థాయిలో విడుదల చేయబోతున్నారు. ఈ సందర్భంగా గురువారం కొత్త పోస్టర్‌ను విడుదల చేశారు. దర్శకుడు మాట్లాడుతూ 'ఎవరికీ అంతు పట్టని ఓ రహస్యాన్ని ఛేదించే బ్రిటీష్ ఏజెంట్‌గా కల్యాణ్‌రామ్ పాత్ర కొత్త పంథాలో ఉంటుంది. భారీ యాక్షన్‌తో పాటు థ్రిల్లింగ్ అంశాలతో సాగుతుంది. కల్యాణ్‌రామ్ భిన్న గెటప్స్‌లో కనిపిస్తారు. ఆయన లుక్స్‌కు మంచి స్పందన లభిస్తున్నది. పాన్ ఇండియా స్థాయిలో విడుదల చేయబోతున్నాం' అన్నారు. ఈ చిత్రానికి సినిమాటోగ్రఫీ: సౌందర్‌రాజన్, సంగీతం: హర్షవర్ధన్ రామేశ్వర్, కథ, స్క్రీన్‌ప్లే, మాటలు: శ్రీకాంత్ విస్సా, నిర్మాత, దర్శకత్వం: అభిషేక్ నామా.

# విద్యార్థిగా సూర్య



తమిళ అగ్ర హీరో సూర్య ప్రయోగాలకు పెట్టింది పేరు. కమర్షియల్ సినిమాలతో పాటు సామాజిక ఇతివృత్తాలను ఎంచుకొని సినిమాలు చేస్తుంటారు. ఆకాశం నీ హద్దురా, జై భీమ్ వంటి చిత్రాలు స్ఫూర్తివంతమైన కథాంశాలతో ప్రేక్షకాదరణ పొందాయి. ప్రస్తుతం సూర్య పీరియాడిక్ చిత్రం 'కంగువ'లో నటిస్తున్నారు. వచ్చే వేసవిలో ఈ సినిమా ప్రేక్షకుల ముందుకురానుంది. ఈ నేపథ్యంలో సుధా కొంగర దర్శకత్వంలో తన తదుపరి సినిమాకు సిద్ధమవుతున్నారు సూర్య. వీరిద్దరి కాంబినేషన్‌లో గతంలో 'ఆకాశం నీ హద్దురా' వంటి సూపర్‌హిట్ చిత్రమొచ్చిన విషయం తెలిసిందే. తాజా సమాచారం ప్రకారం 1965లో తమిళనాడులో జరిగిన యధార్థ సంఘటనల ఆధారంగా ఈ చిత్రాన్ని తెరకెక్కించబోతున్నట్లు తెలిసింది. హిందీ భాషకు వ్యతిరేకంగా జరిగిన ఉద్యమంలో ప్రాణాలు కోల్పోయిన రాజేంద్రన్ అనే వ్యక్తి జీవిత కథ ఆధారంగా ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నట్లు తెలిసింది. ఈ సినిమాలో సూర్య విద్యార్థి నాయకుడిగా

# ఆ డైలాగ్‌తో పడిపోయా!

ఈ ఏడాది ఫిబ్రవరిలో బాలీవుడ్ హీరో సిద్ధార్థ్ మల్హోత్రాను వివాహమాడింది అగ్ర కథానాయిక కియారా అద్వాణీ. 'షేర్షా' చిత్రంలో వీరిద్దరూ కలిసి నటించారు. అక్కడే ఈ జంట మధ్య ప్రేమ చిగురించింది. అనంతరం వివాహ బంధంతో ఒక్కటయ్యారు. ఈ నేపథ్యంలో ఇటీవల 'కాఫీ విత్ కరణ్' షోలో పాల్గొన్న కియారా అద్వాణీ తన వ్యక్తిగత జీవితానికి సంబంధించిన పలు ఆసక్తికరమైన విషయాలను వెల్లడించింది. భర్త సిద్ధార్థ్ మల్హోత్రా తనకు లవ్ ప్రపోజ్ చేసిన క్షణాలను గుర్తుచేసుకుంది. ఆమె మాట్లాడుతూ 'సిద్ధార్థ్ కుటుంబ సభ్యులతో కలిసి ఓసారి రోమ్ టూర్‌కు వెళ్లాను. అక్కడ ఓ రోజు క్యాండిల్ లైట్ డిన్నర్ చేసిన తర్వాత రోమ్ వీధుల్లో సరదాగా నడుచుకుంటూ వెళ్తున్నాం. అప్పుడు ఓ వ్యక్తి మా దగ్గరకు వచ్చి వయోలిన్ ప్లే చేస్తూ పాట వినిపించాడు. వెంటనే సిద్ధార్థ్ మోకాళ్లపై కూర్చొని 'షేర్షా' సినిమాలోని 'ఢిల్లీ కా సీదా సాదా లుండా హూ' (ఢిల్లీకి చెందిన ఓ సాధారణ అబ్బాయిని) అనే డైలాగ్ చెప్పి లవ్ ప్రపోజ్ చేశాడు. ఏదో తెలియని ఆనందంలో వెంటనే ప్రేమకు అంగీకారం తెలియజేశా. మా స్నేహితుడొకరు ఈ సంఘటనను వీడియో తీశారు. నా జీవితంలో చిరకాలం గుర్తుండిపోయే మధుర జ్ఞాపకమది' అంటూ ఆనందం వ్యక్తం చేసింది.

# కేరళలో గుంటూరుకారం

మహేష్‌బాబు కథానాయకుడిగా త్రివిక్రమ్ దర్శకత్వంలో తెరకెక్కిస్తున్న 'గుంటూరు కారం' చిత్రం నిర్మాణం నుంచే ప్రేక్షకుల్లో ఆసక్తిని రేకెత్తిస్తున్నది. ఈ సినిమా ఫస్ట్‌గ్లింప్స్‌తో పాటు ఇటీవలే విడుదల చేసిన ఫస్ట్ సింగిల్ 'ధమ్ మసాలా' సంగీత ప్రియులను ఆకట్టుకుంది. దీంతో రెండో గీతంపై ఆసక్తినెలకొంది. ఈ పాటను సోమవారం విడుదల చేయబోతున్నట్లు చిత్ర నిర్మాత నాగవంశీ ఎక్స్ (ట్విట్టర్) ద్వారా తెలిపారు. ఇదిలా వుండగా ఈ సినిమాకు సంబంధించిన తాజా అప్‌డేట్ వెలువడింది. ప్రస్తుతం కేరళలోని సుందరమైన లొకేషన్లలో ఓ రొమాంటిక్ గీతాన్ని తెరకెక్కిస్తున్నారని తెలిసింది. ఈ షెడ్యూల్ అనంతరం చిత్రబృందం హైదరాబాద్‌లో మరో కీలక షెడ్యూల్‌కు ప్లాన్ చేస్తున్నారని సమాచారం. ప్రకాష్‌రాజ్, బ్రహ్మానందం, జగపతిబాబు, జయరాం తదితరులు నటిస్తున్న ఈ చిత్రాన్ని సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై సూర్యదేవర నాగవంశీ నిర్మిస్తున్నారు. సంక్రాంతి కానుకగా జనవరి 12న ప్రేక్షకుల ముందుకురానుంది.

